నలువైపుల ఉన్న శ్రేష్ఠ విశేష పవిత్ర మరియు ఉన్నత ఆత్మలకు, సదా స్వయాన్ని బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా మాస్టర్ సర్వశక్తివంతులుగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి బలహీనత నుండి ముక్తులూ ఇతరాత్మలకు కూడా ముక్తినిచ్చే ముక్తిదాత పిల్లలకు, సదా స్వమానం యొక్క స్థితిలో స్థితులయ్యేవారికి, సదా అమరభవ! అనే వరదానం యొక్క అనుభవం స్వరూపంలో ఉండేవారికి, నలువైపుల ఉన్నటువంటి వారికి, ఎదురుగా కూర్చున్నవారికి, దూరంగా కూర్చుని కూడా స్నేహంలో లీనమైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు స్వీకరించండి మరియు రాజయోగి నుండి రాజ్యాధికారులు అయ్యే పిల్లలకు నమస్తే.

ప్రశ్నలు

1. తీవ్ర పురుషార్థి నుండి సాధారణ పురుషార్థిగా చేసే మాట ఏది?
2. ముక్తిద్వారం ఇంకా మూసి ఉండడానికి గల కారణం ఏమిటి?
3. కారణం అనే మాట ఎప్పుడు సమాప్తి అయిపోతుంది?
4. మాయ ఎంత జిత్తులమారిగా వస్తుంది?
5. క్రొత్త పిల్లలు అమృతవేళ ఏ వరదానాన్ని గుర్తు చేస్కోవాలి?

## ఈ సంవత్సరం నాలుగు సబ్జెక్టులలో అనుభవం యొక్క అధికారం గలవారిగా అవ్వండి, లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి .....2-4-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్టమణులను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. సంతుష్టమణులు స్వయానికి కూడా ప్రియం, బాబాకి కూడా ప్రియం మరియు పరివారానికి కూడా ప్రియం ఎందుకంటే సంతుష్టత అనేది మహాన్‌శక్తి. సర్వప్రాప్తులు లభించినప్పుడే సంతుష్టత కూడా ధారణ అవుతుంది. ఒకవేళ ప్రాప్తులు తక్కువగా ఉంటే సంతుష్టత కూడా తక్కువగా ఉంటుంది. సంతుష్టత ఇతర శక్తులను కూడా ఆహ్వానిస్తుంది. సంతుష్టత యొక్క వాయుమండలం ఇతరులకు కూడా శక్తిననుసరించి సంతుష్టత యొక్క తరంగాలను ఇస్తుంది. 1. సంతుష్టంగా ఉండే వారి గుర్తు - ప్రసన్నచిత్తంతో కనిపిస్తారు. సదా వారి ముఖం స్వతహాగానే హర్షితంగా ఉంటుంది. సంతుష్ట ఆత్మ ముందు ఏ పరిస్థితి స్వస్థితిని కదిలించలేదు. ఎంత పెద్ద పరిస్థితి అయినా కానీ సంతుష్ట ఆత్మకు కార్టూన్ షో (బొమ్మలాట) వలె మనోరంజనంగా కనిపిస్తుంది. అందువలన వారు పరిస్థితిలో అలజడి అవ్వరు మరియు పరిస్థితి వారిపై యుద్ధం చేయదు, ఓడిపోతుంది. అందువలన అతీంద్రియ సుఖమయ మనోరంజన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. శ్రమ చేయవలసిన పని లేదు. మనోరంజనంగా అనుభవం అవుతుంది. కనుక ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలన చేసుకోండి. పరిశీలించుకోవటం వస్తుంది కదా? వస్తుందా? ఎవరికైతే పరిశీలించుకోవటం వస్తుందో, ఇతరులను కాదు, స్వయాన్ని పరిశీలించుకోవటం వస్తుందో వారు చేతులెత్తండి! పరిశీలించుకోవటం వస్తుందా?

Created by Universal Document Converter

మంచిది, శుభాకాంక్షలు. ప్రతి బిడ్డకు రోజూ అమృతవేళ బాప్‌దాదా నుండి భిన్న భిన్న రూపాలలో వరదానం ఇదే లభిస్తుంది - సంతోషంగా ఉండండి, సంపన్నంగా ఉండండి. అందరికీ రోజు వరదానం లభిస్తుంది, బాప్‌దాదా అందరికీ ఒకేవిధంగా, ఒకేసారి వరదానాన్ని ఇస్తారు. కానీ తేడా ఏమి వస్తుంది? నెంబర్‌వారీగా ఎందుకు తయారవుతున్నారు? దాత ఒక్కరే మరియు ఇచ్చింది కూడా ఒకేవిధంగా, కొంతమందికి తక్కువ, కొంతమందికి ఎక్కువ ఇవ్వటంలేదు, విశాలహృదయంతో ఇచ్చేస్తున్నారు కానీ ఏమి తేడా వస్తుంది? దీని అనుభవం అందరికీ ఉంది ఎందుకంటే ఇప్పటి వరకు బాప్‌దాదా దగ్గరికి ఈ ధ్వని చేరుతుంది. ఆ ధ్వని ఏమిటో తెలుసు కదా? ఈ ధ్వని అప్పుడప్పుడు మరియు కొద్దికొద్దిగా ఇప్పటి వరకు వస్తుంది. బ్రాహ్మణాత్మల జీవిత నిఘంటువు నుండి ఈ రెండు మాటలు తొలగిపోవాలి అని బాప్‌దాదా చెప్పారు. అవినాశి బాబా, అవినాశి ఖజానాలు, మీరందరు కూడా అవినాశి శ్రేష్టాత్మలు. ఏ మాట ఉండాలి? అప్పుడప్పుడు అనాలా లేదా సదా అనాలా? ప్రతి ఖజానా ముందు సర్వ అనే మాటను పరిశీలన చేసుకోండి - సర్వశక్తులు సదా ఉన్నాయా? సర్వగుణాలు సదా ఉన్నాయా? మీ భక్తులు మీ గుణాలు పాడేటప్పుడు ఏమంటారు? అప్పుడప్పుడు గుణదాతలు అని అంటారా? బాప్‌దాదా ప్రతి వరదానంలో సదా అనే మాట చెప్పారు. సదా సర్వశక్తివంతులు అన్నారు కానీ అప్పుడప్పుడు శక్తివంతులు, అప్పుడప్పుడు సర్వశక్తివంతులు అనలేదు. ప్రతి సమయం రెండు మాటలు మీరు కూడా అంటున్నారు, బాబా కూడా అంటున్నారు, సమానంగా అవ్వండి అని అన్నారు కానీ కొద్దికొద్దిగా సమానంగా అవ్వండి అని అనలేదు. సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వండి అని అంటారు కానీ పిల్లలు అప్పుడప్పుడు ఏమి చేస్తున్నారు? బాప్‌దాదా కూడా ఆట చూస్తూ ఉంటారు కదా! పిల్లల ఆట చూస్తూనే ఉంటారు. పిల్లలు ఏమి చేస్తున్నారు; కొద్దిమందే, అందరు కాదు. 2. ఏవైతే వరదానాలు లభించాయో వాటన్నింటినీ ఆలోచించి, వర్ణన చేసి పుస్తకంలో నోట్ చేసుకుంటున్నారు, స్మృతి కూడా చేస్తున్నారు కానీ వరదాన రూపి బీజాన్ని ఫలీభూతం చేయటంలేదు. బీజం ద్వారా ఫలాన్ని పొందలేకపోతున్నారు. చాలా మంచి వరదానం అని కేవలం వర్ణన చేసి సంతోషిస్తున్నారు. వరదానం అనేది బీజం; ఆ బీజాన్ని ఎంతగా ఫలీభూతం చేసుకుంటారో అంత వృద్ధి పొందుతారు. ఫలీభూతం చేసుకునే రహస్యం ఏమిటి? సమయానికి కార్యంలో ఉపయోగించటం. కార్యంలో ఉపయోగించటం మర్చిపోతున్నారు, కేవలం పుస్తకాలలో చూసి చాలా మంచి వరదానం, చాలా మంచి వరదానం అని వర్ణన చేస్తున్నారు. బాప్‌దాదా చాలా మంచి వరదానం ఇచ్చారు అంటున్నారు కానీ ఎందుకు ఇచ్చారు? దానిని ఫలీభూతం చేసుకునే టందుకు ఇచ్చారు. బీజం ద్వారా ఫలం యొక్క విస్తారం లభిస్తుంది. వరదానాన్ని స్మరిస్తున్నారు కానీ వరదాన స్వరూపంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అవుతున్నారు మరియు బాప్‌దాదా ప్రతి ఒక్కరి భాగ్యం చూసి సంతోషిస్తూ ఉంటారు కానీ బాప్‌దాదా మనస్సు యొక్క ఆశ ఏమిటో ఇంతకు ముందే చెప్పారు. మేము కారణాలను సమాప్తి చేసి సమాధాన స్వరూపంగా అవుతాము అని అందరు చేతులెత్తారు; గుర్తుందా! హోమ్‌వర్క్ జ్ఞాపకం ఉందా? కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో లేదా ఉత్తరాల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా ఫలితం వ్రాసారు కూడా! మంచిది, ధ్యాస పెట్టారు కానీ బాప్‌దాదాకి ఇష్టమైన సదా అనే మాట ఉందా? ఎవరైతే వచ్చారో మీరందరు, విన్నా లేదా చదువుకున్నా కానీ ఒక నెల హోమ్‌వర్క్‌లో, ఒక నెల అయ్యింది అంతే, ఎక్కువ కూడా అవ్వలేదు, ఒక నెల అయితే లక్ష్యం పెట్టుకున్నారు.

Created by Universal Document Converter

ఒకరికొకరు వర్ణన కూడా చేసుకున్నారు కానీ ఎవరైతే ఒక నెల హోమ్‌వర్క్‌లో మంచి మార్కులు తీసుకునే వారిగా అయ్యారో వారు చేతులెత్తండి! ఎవరైతే పాస్ అయ్యారో వారు; మీరు పాస్ అయ్యారు, పాస్‌విత్‌ఆనర్ అయిన వారు? పాస్‌విత్‌ఆనర్ అయిన వారు నిల్చోండి! మాతలు కాదు; అక్కయ్యలలో, టీచర్స్ ఎవరు చేయి ఎత్తలేదు. ఎవరూ లేరు. మధువనం వారు ఉన్నారా? వీరి ఫలితం చాలా తక్కువ ఉంది.(చాలా కొద్దిమంది నిల్చున్నారు) మంచిది, సేవాకేంద్రాలలో కూడా ఉంటారు. శుభాకాంక్షలు, చప్పట్లు అయితే కొట్టండి. బాప్‌దాదా నవ్వుకుంటున్నారు, బాప్‌దాదాపై ఎవరికి ప్రేమ ఉంది? మరియు ఎంత ఉంది? అంటే ఏమి జవాబు ఇస్తారు? బాబా, ఎంత ప్రేమ ఉంది అంటే చెప్పలేనంత అని అంటారు. చాలా బాగా జవాబు చెప్తారు. బాప్‌దాదా కూడా సంతోషపడతారు. కానీ ప్రేమకి రుజువు ఏమిటి? ఎవరితో ప్రేమ ఉంటుందో, ఈరోజుల్లో ప్రపంచంలో అయితే దేహాభిమానం యొక్క ప్రేమ ఉన్నవారు తమ ప్రేమ కోసం ప్రాణాన్నే అర్పిస్తున్నారు. మరి పరమాత్మ ప్రేమ కోసం బాబా చెప్పింది చేయటంలో పిల్లలకు కష్టమెందుకు? పాటలు అయితే చాలా మంచిగా, బాగా పాడతారు. బాబా, మేము బలిహారం అయిపోయే దీపపు పురుగులం, దీపానికి బలి అయ్యేవారము అని పాడతారు. మరి ఈ కారణం అనే మాటను స్వాహా చేయలేరా? ఇప్పుడు ఈ సంవత్సరం యొక్క అంతిమ మిలనం వచ్చేసింది. తర్వాత సంవత్సరం ఏమౌతుందో అని బాబా మరియు మీరు చూస్తున్నారు, చూస్తారు కానీ సమయం యొక్క పిలుపు అని మీరు చెప్తున్నారు కదా! భక్తుల పిలుపు, సమయం యొక్క పిలుపు, దు:ఖీ ఆత్మల పిలుపు, మీ యొక్క స్నేహి, సహయోగి ఆత్మల పిలుపుని మీరే పూర్తి చేస్తారు కదా! మీ బిరుదు ఏమిటి? మీ కర్తవ్యం ఏమిటి? ఏ కర్తవ్యం కొరకు బ్రాహ్మణులుగా అయ్యారు? మీ బిరుదు - విశ్వ పరివర్తకులు. విశ్వపరివర్తన అనేది మీ కార్యం మరియు మీ తోడు ఎవరు? బాప్‌దాదాతో పాటుగా ఈ కార్యానికి నిమిత్తం అయ్యారు. కనుక ఏమి చేయాలి? చేస్తారా అని చేతులు ఎత్తిస్తే ఇప్పుడు కూడా బాగా ఎత్తుతారు. లక్ష్యం పెట్టుకున్నారు, బాప్‌దాదా చూసారు, మొత్తం ఈ సంవత్సరం యొక్క సీజన్ అంతటిలో అందరు సంకల్పం చేసారు కానీ సఫలతకు తాళంచెవి - ధృఢత. చేయాల్సిందే అనుకోవడానికి బదులు అప్పుడప్పుడు చేస్తున్నారు, నడుస్తున్నాను, చేసేస్తాను అనే ఈ సంకల్పాలు ధృఢతను సాధారణం చేసేస్తున్నాయి. ధృఢతలో కారణం అనే మాట రానే రాదు, నివారణ అయిపోతుంది. కారణమనేది వస్తుంది కానీ పరిశీలన ఉన్న కారణంగా కారణం నివారణలోకి మారిపోతుంది.

బాప్‌దాదా ఫలితాన్ని పరిశీలిస్తే ఏమి చూసారు? జ్ఞాని, యోగి, ధారణస్వరూపం, సేవాధారి; నాలుగు సబ్జక్టులలో ప్రతి ఒక్కరు శక్తిననుసరించి జ్ఞానిగా, యోగిగా అయ్యారు, ధారణ కూడా చేస్తున్నారు, సేవ కూడా చేస్తున్నారు. కానీ నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపంగా అవ్వటంలో, అనుభవం యొక్క అధికారంలో లోపం కనిపిస్తుంది. అనుభవీ స్వరూపం, జ్ఞానస్వరూపంలో కూడా అనుభవీ స్వరూపం అంటే జ్ఞానాన్ని నాలెడ్జ్ అంటారు కనుక 3. అనుభవీమూర్తి అయిన ఆత్మలో నాలెడ్జ్ అంటే ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే తెలివి, జ్ఞానం యొక్క ప్రకాశం మరియు శక్తి ఉంటాయి, అనుభవీ స్వరూపం అంటే జ్ఞానీఆత్మ యొక్క ప్రతి కర్మలో లైట్ మరియు మైట్ స్వతహాగా ఉండాలి.జ్ఞాని అనగా జ్ఞానం తెలుసుకోవటం మరియు వర్ణించటంతో పాటు ప్రతి కర్మలో ఆ ప్రకాశం మరియు శక్తి ఉండాలి. అనుభవీ స్వరూపంతో ప్రతి కర్మ స్వతహాగా

Created by Universal Document Converter

శ్రేష్టంగా మరియు సఫలం అవ్వాలి. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు ఎందుకంటే జ్ఞానం యొక్క అనుభవీమూర్తులు కనుక. అనుభవం యొక్క అధికారం అన్ని అధికారాల కంటే శ్రేష్టమైనది. జ్ఞానాన్ని తెలుసుకోవటం మరియు జ్ఞానం యొక్క అనుభవీస్వరూపం యొక్క అధికారంతో ప్రతి కర్మ చేయటంలో తేడా ఉంది. అయితే అనుభవీ స్వరూపులేనా? పరిశీలించుకోండి. నాలుగు సబ్జెక్టులలో పరిశీలించుకోండి. నేను ఆత్మను సరే కానీ ఈ విషయం యొక్క అనుభవీ స్వరూపమై ప్రతి కర్మ చేస్తున్నారా? అనుభవం యొక్క అధికారం అనే ఆసనంపై ఆసీనులు అయితే శ్రేష్టకర్మ, సఫలతాస్వరూప కర్మ ఆ అధికారం ముందు స్వతహా సంస్కారంగా కనిపిస్తుంది. ఆలోచిస్తున్నారు కానీ అనుభవీ స్వరూపంగా అవ్వాలి, యోగయుక్త, రాజయుక్త సంస్కారం సహజ స్వభావం అయిపోవాలి. ధారణలో కూడా సర్వగుణాలు స్వతహాగానే ప్రతి కర్మలో కనిపించాలి. ఇలా సదా అనుభవీ స్వరూపంలో ఉండాలి, అనుభవమనే సీట్‌పై సెట్ అవ్వటంపై ధ్యాస పెట్టుకోవాలి, ఇప్పుడు ఇది అవసరం. అనుభవమనే అధికారం యొక్క ఆసనం చాలా గొప్పది. అనుభవాన్ని మాయ కూడా తొలగించలేదు ఎందుకంటే మాయా అధికారం కంటే అనుభవమనే అధికారం కోటానుకోట్లరెట్లు ఉన్నతమైనది. ఆలోచించటం వేరే విషయం, మననం చేయటం వేరే విషయం, అనుభవీ స్వరూపంగా అయ్యి నడవటం ఇప్పుడు అవసరం.

అయితే, ఇప్పుడు ఈ సంవత్సరంలో ఏమి చేస్తారు? ఒక సబ్జెక్టులో ఎక్కువమంది పాస్ అయిపోయినట్లు బాప్‌దాదా చూశారు, అది ఏ సబ్జెక్టు? సేవ అనే సబ్జెక్టు. బాప్‌దాదా దగ్గరకి నలువైపుల నుండి సేవ యొక్క రికార్డ్ చాలా మంచిగా వచ్చాయి మరియు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఈ సంవత్సరం యొక్క సేవా సమాచారాల కంటే చాలా ఎక్కువ ఉన్నట్లు కనిపించాయి. ప్రతి ఒక వర్గం వారు, ప్రతి జోన్ వారు రకరకాల రూపాలతో సేవలో సఫలత పొందారు. అందువలన బాప్‌దాదా ప్రతి జోన్ వారికి, ప్రతి వర్గం వారికి కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు. మంచి, మంచి ప్లాన్స్ కూడా తయారుచేసారు. కానీ 4. ఇప్పుడు సమయానుసారం ఇది అకస్మాత్తు యొక్క సీజన్. మీరు చూసి ఉంటారు లేదా విని ఉంటారు; ఈ సంవత్సరంలో ఎంతమంది బ్రాహ్మణులు అకస్మాత్తుగా శరీరం వదిలేసారు! కనుక ఇప్పుడు అకస్మాత్తు అనే గంటలు తీవ్రం అవుతాయి. దాని ప్రకారంగా ఇప్పుడు ఈ సంవత్సరంలో నాలుగు సబ్జెక్టులలో అనుభవీ స్వరూపంగా ఎంత వరకు అయ్యాను అనేది చూసుకోండి; ఎందుకంటే నాలుగు సబ్జెక్టులలో మంచి మార్కులు కావాలి. ఒకవేళ ఒక సబ్జెక్టులో అయినా పాస్ మార్కులు కంటే తక్కువ వస్తే పాస్‌విత్‌ఆనర్ యొక్క మాలలో మణిగా, బాప్‌దాదా యొక్క కంఠహారంగా ఎలా అవుతారు! ఏ రూపంగా ఓడిపోయినా కానీ బాబా యొక్క కంఠహారంగా అవ్వలేరు. ఇక్కడ చేతులెత్తిస్తే అందరు ఏమంటారు? లక్ష్మీ నారాయణులు అవుతాము అంటారు. లక్ష్మీ నారాయణులుగా అయినా లేదా లక్ష్మీ నారాయణుల కుటుంబంలోని వారిగా అవ్వటం కూడా శ్రేష్టపదవియే. అందువలన బాప్‌దాదా కేవలం ఒక మాట చెప్తున్నారు, ఇప్పుడు తీవ్రవేగంతో ఎగిరేకళలో ఎగురుతూ ఉండండి మరియు మీ ఎగిరేకళ యొక్క తరంగాల ద్వారా వాయుమండలంలో సహయోగం యొక్క వాయుమండలం వ్యాపింప చేయండి. ప్రకృతిని కూడా పరివర్తన చేసి తీరుతాం అని ప్రకృతి గురించి మీరు శపథం చేస్తారు కదా! శపథం చేసారు కదా? చేసారా శపథం? చేసారు. భుజాలు ఊపండి, చేతులు కాదు. మీ సహయోగి మనుష్యాత్మలను దుఃఖం, అశాంతి నుండి పరివర్తన చేయలేరా?

Created by Universal Document Converter

ఈ ప్రతిజ్ఞ ఒకటి చేసారు, మరియు బాప్‌దాదాకి కూడా ప్రతిజ్ఞ చేసారు - మేమందరం ఇప్పుడు కూడా నీ కార్యంలో సహయోగులం, పరంధామంలో కూడా తోడుగా ఉంటాము మరియు రాజ్యంలో కూడా బ్రహ్మాబాబా తో పాటు ఉంటాము అని ప్రతిజ్ఞ చేసారు కదా! వెంట వెళ్తాము, వెంటే ఉంటాము మరియు ఇప్పుడు కూడా వెంటే ఉంటాము అని. కనుక బాబా యొక్క సైగ సమయానుసారం చూస్తున్నారు - అకస్మాత్తు మరియు ఎవరెడి. దాదీ శరీరం వదిలేస్తారు అని అనుకున్నారా? అకస్మాత్తు ఆటను చూసారు కదా! కనుక ఈ సంవత్సరం ఎవరెడీగా ఉండండి. బాబా మనస్సులోని ఆశలు పూర్తి చేసే ఆశాదీపాలుగా అవ్వాల్సిందే. బాబా యొక్క ఆశలు ఏమిటో తెలుసు కదా! అలా తయారవ్వాలా? తయారైపోతాం, చూస్తాం... అని అంటారా? తయారవ్వాల్సిందే అనేవారు చేతులెత్తండి! కెమెరాలో వచ్చేస్తుంది చూడండి. బాప్‌దాదాని అయితే చాలా బాగా సంతోషం చేసేస్తారు. బాప్‌దాదా కూడా పిల్లలు లేకుండా ఒంటరిగా వెళ్ళలేరు. బ్రహ్మాబాబా కూడా ముక్తిద్వారాన్ని తెరిచేటందుకు పిల్లలైన మీ కోసం ఎదురు చూస్తున్నారు. ఎడ్వాన్స్‌పార్టీ కూడా ఎదురుచూస్తున్నారు. మీరు తయారయ్యేవారు. మీరు ఎదురు చూసేవారు కాదు, తయారయ్యేవారు. కనుక ఈ సంవత్సరం లక్ష్యం పెట్టుకోండి - లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా ఉంచుకోవాలి. లక్ష్యం చాలా ఉన్నతంగా ఉండి లక్షణాలలో బలహీనంగా ఉండకూడదు. లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉండాలి. సమానంగా అవ్వాలి అని మీ మనస్సు యొక్క ఆశ ఏదైతే ఉందో అది ఎప్పుడు పూర్తవుతుందంటే లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉన్నప్పుడు. లక్ష్యం మరియు లక్షణాలలో ఇప్పుడు కొద్దికొద్దిగా తేడా వస్తుంది. ప్లాన్ అయితే చాలా బాగా తయారు చేస్తున్నారు, పరస్పరం ఆత్మిక సంభాషణ కూడా బాగా చేస్తున్నారు. ఒకరికొకరు ధ్యాస కూడా ఇప్పించుకుంటున్నారు. దృఢత మా జన్మసిద్ధఅధికారం అనే ఈ సంకల్పాన్ని అనుభవీ స్వరూపంలోకి తీసుకురండి. ఏదైతే చెప్తున్నానో దానిని అనుభవం చేసుకుంటున్నానా అని పరిశీలించుకోండి. మొదటి మాట - నేను ఆత్మను అని; దీనినే పరిశీలించుకోండి. ఆత్మ స్వరూపం యొక్క అనుభవం యొక్క అధికారినేనా అని; ఎందుకంటే అనుభవం యొక్క అధికారం నెంబర్‌వన్.

(హాల్‌లో కొంచెం అలజడి జరిగింది) మీరందరు ఏ స్థితిలో ఉన్నారు? అలజడిలో ఉన్నారా? దాని గురించి ధ్యాస పెట్టవలసినవారు ధ్యాస పెడుతు న్నారు, మీరు ఏమి చేయాలి? శుభ భావన యొక్క తరంగాలను వ్యాపింప చేయాలి. అయితే ఇలా ప్రతి విషయం ఎదురుగా తెచ్చుకోండి. ఆత్మ, పరమాత్మ, సృష్టిచక్రం అన్నింటిలో అనుభవీమూర్తిగా ఎంత వరకు అయ్యాను? మంచిది. ఏ పరిస్థితిలోనైనా స్వస్థితిలో ఉండగలుగు తున్నారా? మనస్సు యొక్క ఏకాగ్రత ఉండాలి. మంచిది. మూడు బిందువుల యొక్క స్మృతి స్వరూపం కాగలరా! కేవలం బిందువు అంతే. మంచిది.

బాబా ప్రేమలో లీనమై ఉండే నలువైపుల ఉన్న అతి ప్రియ ఆత్మలకు, సదా స్వమానధారి, స్వరాజ్యాధికారి విశేషాత్మలకు, ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరే నలువైపుల ఉన్న పిల్లలకు, మనస్సు యొక్క తరంగాల ద్వారా వాయుమండలాన్ని శాంతిగా, శ్రేష్టంగా తయారు చేసేవారికి, అందరికీ బాబా సందేశానిచ్చి దు:ఖం నుండి విడిపించి ముక్తి వారసత్వాన్ని ఇచ్చేవారికి, సదా ధృడత ద్వారా సఫలతను ప్రాప్తింప చేసుకునేవారికి, మనస్సుకి సమీపంగా ఉండే నలువైపుల పిల్లలకు మరియు ఎదురుగా వచ్చిన పిల్లలందరికీ, మనస్సుకి అతి ప్రియమైన పిల్లలందరికీ, మనస్పూర్వక ఆశీర్వాదాలు, ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

ప్రశ్నలు

1. సంతుష్ట ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
2. బాబా ఇచ్చిన వరదానం యొక్క ఫలం పొందటం ఎలా?
3. జ్ఞానంతో అనుభవీమూర్తి అయిన ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
4. వర్తమాన సమయం ఎటువంటి సీజన్?

## సంతుష్టమణి అయ్యి విశ్వంలో సంతుష్టత యొక్క ప్రకాశాన్ని వ్యాపింప చేయండి. సంతుష్టంగా ఉండండి మరియు సర్వులను సంతుష్టం చేయండి ....20-10-08

ఈరోజు బాప్‌దాదా సదా సంతుష్టంగా ఉండే తన యొక్క సంతుష్ట మణులను చూస్తున్నారు. ఒకొక్క సంతుష్టమణి యొక్క మెరుపు వలన నలువైపుల ఎంత అందంగా మెరుస్తూ ఉందో! ప్రతి ఒక్క సంతుష్టమణి బాబాకి మరియు ప్రతి ఒక్కరికి, స్వయానికి కూడా ఎంత ప్రియమో! సంతుష్టత సర్వులకు ప్రియం. సంతుష్టత సదా సర్వ ప్రాప్తి సంపన్నమైనది. ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఏ వస్తువు యొక్క అప్రాప్తి ఉండదు. సంతుష్ట ఆత్మలో సంతుష్టత అనేది స్వతహా సంస్కారంగా ఉంటుంది. సంతుష్టతా శక్తి స్వతహాగా మరియు సహజంగా నలువైపుల వాయుమడలంలో వెదజల్ల బడుతుంది. వారి యొక్క ముఖం మరియు వారి యొక్క నయనాలు వాయు మండలంలో కూడా సంతుష్టత యొక్క అలను వ్యాపిస్తాయి. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఇతర విశేషతలు స్వతహాగానే వచ్చేస్తాయి. సంతుష్టత అనేది సంగమయుగంలో బాబా ఇచ్చిన విశేష దానం. సంతుష్టత యొక్క స్థితి పరిస్థితిపై సదా విజయీగా చేస్తుంది. పరిస్థితి మారుతూ ఉంటుంది కానీ సంతుష్టత యొక్క శక్తి సదా ఉన్నతిని ప్రాప్తింప చేస్తుంది. ఎన్ని పరిస్థితులు ఎదురుగా వచ్చినా కానీ సంతుష్టమణి ముందు ప్రతి సమయం ప్రకృతి ఒక తోలుబొమ్మలాట వలె కనిపిస్తుంది. మాయ మరియు ప్రకృతి యొక్క తోలుబొమ్మలాట ఇది; కనుక సంతుష్ట ఆత్మ ఎప్పుడూ అలజడి అవ్వదు. పరిస్థితి యొక్క ఆట మనోరంజనంగా అనుభవం అవుతుంది. ఇలా మనో రంజనంగా అనుభవం చేసుకోవాలంటే మీరు సదా సాక్షి స్థితి అనే ఆసనంపై స్థితులై ఉండాలి. దృశ్యం ఎంతగా మారినా కానీ సాక్షిస్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉండే సంతుష్ట ఆత్మ సాక్షియై ప్రతి పరిస్థితిని తన యొక్క స్వస్థితి ద్వారా మార్చేస్తుంది. నేను సదా సంతుష్టమేనా? అని ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలి. సదాయేనా? సదా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా?

ప్రతి శక్తి గురించి లేదా సంతోషం గురించి లేదా డబల్ లైట్‌గా ఉండటం గురించి ఇలా ఏదైనా కానీ సదా అనే మాటను సదా గుర్తు పెట్టుకోండి అని పిల్లలకు ఎప్పుడూ బాప్‌దాదా చెప్తూ ఉంటారు. అప్పుడప్పుడు అనే మాట బ్రాహ్మణ జీవితం యొక్క నిఘంటువులోనే లేదు. ఎందుకంటే సంతుష్టత అంటేనే అన్నీ ప్రాప్తించటం. ఎక్కడ సర్వ ప్రాప్తులు ఉంటాయో అక్కడ అప్పుడప్పుడు అనే మాటే ఉండదు. కనుక సదా అనుభూతి చేసుకుంటారా లేక పురుషార్థం

Created by Universal Document Converter